క్లుప్తంగా

సన్మానం



సిరిసిల్లటౌన్: జాతీయ ఎస్సీ కమీషన్ మెంబర్ వడ్డెపల్లి రామచందర్‌ను మంగళవారం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రామచందర్ జిల్లా అధికారిక పర్యటనకు వచ్చిన సందర్భంగా పట్టణంలోని పంచాయ తీరాజ్ అతిథి గృహంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, నాయకులు బూర విష్ణు, అన్నల్‌దాస్ వేణు, సురువు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌ను మండల సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్ మంగళవారం జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఆయనను సత్కరించారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా సుధాకర్ కోరారు.

ఆర్జేసీ క్యాడర్ ఈవోను నియమించాలి

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై ఎన్నో వాగ్దానాలు చేసి తప్పించుకున్న గత ప్రభుత్వం వలె ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తుందని బీజేపీ నాయకులు రేగుల సంతోష్‌బాబు మంగళవారం ప్రకటనలో విమర్శించారు. కొంతకాలంగా కోడెల మృత్యువాత, గోశాల నిర్వహణ లోపం, ఇంజినీరింగ్‌శాఖ వైఫల్యం, వసతి గదులు, భక్తుల క్యూలైన్ సమస్యలు, శానిటేషన్ సరిగా లేకపోవడం లాంటి అనేక సమస్యలపై భక్తులు ఫిర్యాదు చేస్తున్నా రెగ్యులర్ ఈవోను ఎందుకు నియమించడంలేదని ప్రశ్నించారు. డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారిని కార్యనిర్వహణ అధికారిగా నియమించకుండా ఎక్కడో విధులు నిర్వహించే అధికారులను ఇన్‌చార్జీలుగా నియమించడం సరికాదన్నారు. ఆలయ సంప్రదాయాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఎంపీడీవోకు వినతి



బోయినపల్లి: ప్రభుత్వ ప్రకటించిన గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పేదలు అందరికీ వర్తించేలా చూడాలని సీపీఎం మండల నాయకులు ఎంపీడీవో బీమా జయశీలకు మంగళవారం వినతిపత్రం అందించారు. ఎనిమిది గడుస్తున్నా ఇప్పటికీ చాలామందికి గృహజ్యోతి వర్తించడం లేదన్నారు. అర్హులైన వారికి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్, బొడ్డు రాజలింగం, ఆవుల మల్లయ్య, తదితరులు ఉన్నారు.


సకాలంలో రైతుబంధు అందించాలి

గంభీరావుపేట: పెట్టుబడి సాయం పెంచి సకాలంలో రైతులకు రైతుబంధు అందించాలని రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గంభీరావుపేట సింగిల్‌విండో ప్రత్యేక మహాజన సభ డీసీవో బుద్ధనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా నాఫ్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు హాజరయ్యారు. రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వాలు పనిచేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో సమయానికి రైతుబంధు అందించారన్నారు. కాగా రైతుల అభిప్రాయాలను ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి పంపిస్తామని డీసీవో తెలిపారు. సమావేశంలో సింగిల్‌విండో వైస్‌చైర్మన్ రామానుజాగౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, ఏఎంసీ మాజీ చైర్మన్లు దయాకర్‌రావు, హన్మంతరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు, ఏఈవోలు, పాల్గొన్నారు.

ఖాతాదారులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

బోయినపల్లి: సహకార, వాణిజ్య బ్యాంకుల్లో ఖాతాలు తీసుకునే ఖాతాదారులు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చేయించుకోవాలని కేడీసీసీబీ ఏజీఎం నాగరాజు పేర్కొన్నారు. మండలకేంద్రానికి చెందిన తిరుపతి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా, నామినీ పెరుమాండ్ల నారాయణకు మంగళవారం ఏజీఎం నాగరాజు రూ.2లక్షల బాండ్‌ను అందించారు. ప్రతీ ఖాతాదారు పీఎంజేజేబీవై ఖాతా తీసుకోవాలన్నారు. ఇక్కడ మేనేజర్ అనితారాణి, ఫీల్డ్ ఆఫీసర్ విక్రమ్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ సిబ్బందికి రెయిన్ కోట్స్



వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండలంలోని గ్రామాల విద్యుత్ సిబ్బందికి వానాకాలం సందర్భంగా అర్బన్ సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు మంగళవారం రెయిన్ కోట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



కోతకు గురైన బోయినపల్లి మండలంలోని విలాసాగర్ రోడ్డు



వీర్నపల్లి నుంచి ఎల్లారెడ్డిపేటకు వెళ్లే దారిలో..

రోడ్లు ఇలా.. ప్రయాణమెలా?

బోయినపల్లి మండలంలోని కొదురుపాక నుంచి విలాసాగర్ వెళ్లే రోడ్డులో చిన్న పాటి వర్షానికే పలుచోట్ల రోడ్డు ఇలా భారీగా కోతకు గురైంది. రాత్రి పూట ఎదురుగా వాహనాలు వచ్చే క్రమంలో రోడ్డు దిగితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు కోతకు గురైన రోడ్డును మరమ్మతు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. వీర్నపల్లి మండలంలో గతేడాది కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులు మరమ్మతుకు నోచుకోవడం లేదు. మద్దిమల్ల, వీర్నపల్లి, కంచర్ల, భూక్యతండా, రంగంపేట, అడవిపదిర, వన్‌పల్లి, గర్జనపల్లి గ్రామాల మధ్య ఉన్న రహదారులకు వరద కోతకు గురయ్యాయి. అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకున్నారు. మళ్లీ వర్షాలు కురుస్తుండటంతో మరింత ధ్వంసమై ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



చినుకు పడితే చిత్తడే..

కోనరావుపేట: మండలంలోని ప్రధాన రహదారులన్నీ చినుకు పడితే చిత్తడిగా మారుతున్నాయి. ప్రధాన రహదారులపై నీరు నిలుస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కొలనూర్‌లో సిరిసిల్ల-కోనరావుపేట ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. నిమ్మపల్లి శివారులో కొండాపూర్ స్టేజీ వద్ద తారు రోడ్డుపై నీరు నిలుస్తోంది. చిన్న వానకే నీరు నిలవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు వాపోతున్నారు.

అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తించాలి



కోనరావుపేట: ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట: అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి హాజరై పదవికాలం ముగిసిన ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేసిన సేవలతోనే ప్రజాప్రతినిధులకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రజాప్రతినిధుల పదవికాలం ముగిసినా మండలాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. మూలవాగుపై వంతెనలు, మంగళ్లపల్లి రహదారి, కోనరావుపేటకు డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. మండలసభలో వివిధ శాఖల అధికారులు అందజేసిన నివేదికల్లో సమగ్ర సమాచారం లోపించిందన్నారు. నివేదికలు సమర్పించని శాఖల బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య, ఎంపీడీవో శశికళ, వైస్‌ఎంపీపీ వంగపెల్లి సుమలత, అన్ని గ్రామాల ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

వీర్నపల్లి: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ మాలోత్ భూల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శాఖలవారీగా నివేదికలను చదివి వినిపించారు. అనంతరం జెడ్పీటీసీ గుగులోత్ కళావతి మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చూడాలన్నారు. ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. అనంతరం ఎంపీటీసీలు, అధికారులను సన్మానించి వారికి జ్ఞాపిక అందించారు. ప్రజాప్రతినిధులు ఎంపీపీ, జెడ్పీటీసీని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ ఎలుసాని ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీపీ నరేశ్ కుమార్, ఏపీఓ శ్రీహరి, ఏవో భూంరెడి జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చంద్ పాషా, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, ఎంపీటీసీలు అరుణ్ కుమార్, బానోత్ పద్మ, పంబాల రేణుక, నాయకులు బంజారా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేశ్‌నాయక్, మాలోత్ సంతోష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



వీర్నపల్లి: మాట్లాడుతున్న ఎంపీపీ భూల

బోయినపల్లి ఎస్సైపై ఫిర్యాదు

సిరిసిల్లక్రైం: గ్రానైట్ కంపెనీతో వల్ల జరిగే నష్టంపై ఫిర్యాదు చేసినందుకు ఎస్సై కంపెనీ వారితో కుమ్మక్కై తనపై కక్షసాధింపులకు దిగుతున్నారని బీజేపీ సీనియర్ నాయకుడు క్యాతం తిరుపతిరెడ్డి మంగళవారం బోయినపల్లి ఎస్సైపై ఎస్పీ అఖిల్ మహాజన్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని కోరెం శివారు కొండపోచమ్మ ఆలయం గుట్ట వద్ద గ్రానైట్ పనులు ప్రారంభమవుతున్నాయని భక్తులకు, రైతులకు ఇబ్బంది ఉంటుందని ఏప్రిల్ 1న ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని పోలీస్‌బాస్ ఫిర్యాదును బోయినపల్లి పోలీసుస్టేషన్‌కు అప్పగించారు. అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి తనను స్టేషన్‌కు రావాలని బైండోవర్ చేసేందుకు యత్నించడంతో పాటు తప్పుడు కేసులు నమోదు చేయడానికి ప్రయత్నించడంతో, తన చంపేందుకు కుట్ర పన్నుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సైపై చర్యలు తీసుకుని తనకు రక్షణ కల్పించాలన్నారు.

రేపు దొడ్డి కొమురయ్య వర్ధంతి



బోయినపల్లి: జిల్లాకేంద్రంలో ఈనెల 4న దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు జిల్లా కుర్మ సంఘం అధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య కోరారు. ఈ మేరకు సభను విజయవంతం చేయాలని రూపొందించిన పోస్టర్‌ను మండలకేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. వాసం మల్లేశం, మీసం లక్ష్మణ్, బొజ్జ కనుకయ్య, బత్తుల మహేందర్, గుంటి శంకర్, బోయిని ఎల్లేశ్, జంగ సత్యం, హరీశ్, పర్శ మల్లేశం, గురజాల శ్రీధర్, మాడిచెట్టి శ్రీనివాస్ తదితరులున్నారు.

చందుర్తి: జిల్లాకేంద్రంలోని వాసవి ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 4న నిర్వహించనున్న దొడ్డి కొమురయ్య వర్ధంతిని విజయవంతం చేయాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య కోరారు. మండలకేంద్రంలో వాల్ పోస్టర్లను మండల కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కనుకయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు కమలాకర్, మాజీ సెస్‌డైరెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

ముస్తాబాద్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని యాదవ సంఘం జిల్లా బాధ్యులు చెవుల మల్లేశం యాదవ్ కోరారు. మండలకేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించారు. సిరిసిల్లలో నిర్వహించే వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జగ్గాని మల్లేశ్, యాది మల్లేశ్, ఎల్లం, స్వామి, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, తదితరులు

వేములవాడ: పట్టణంలోని మహాలక్ష్మీవీధి గౌడసంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేణుకా ఎల్లమ్మ, బద్ది పోచమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు, గౌడ సంఘం నాయకులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు విప్ ఆది శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు.

మద్యంతాగి వాహనాలు నడపొద్దు



ఇల్లంతకుంటలో ఆటోవాలాలతో మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్ గౌడ్



ముస్తాబాద్ : ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శేఖర్‌రెడ్డి

- సీఐ శ్రీనివాస్‌గౌడ్

ఎల్లారెడ్డిపేట: ఆటోడ్రైవర్లు మద్యంతాగి వాహనాలు నడపొద్దని సీఐ శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. మండలంలోని ఆటో డ్రైవర్లకు మంగళవారం రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం రాచర్లగొల్లపల్లి శివారులో వాహన తనిఖీలు చేపట్టారు. సరైనపత్రాలు లేని 15మంది వాహన యజమానులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మద్యంతాగి వాహనాలు నడపడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఎస్సై రమాకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దు

ఆటోలలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రమాకాంత్ హెచ్చరించారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆటోడ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యంతాగి వాహనాలు నడపడంతోనే ప్రమాదాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే డ్రైవింగ్ లైసెన్స్‌ల రద్దు చేస్తామని హెచ్చరించారు.

తంగళ్లపల్లి: ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేకుండా చర్యలు తప్పవని ఇల్లంతకుంట ఎస్సై కదిరె శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం ఇల్లంతకుంట మండలకేంద్రంలో ఆటోవాలాలకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యంతాగి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై శేఖర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యంతాగి వాహనాలు నడపవద్దన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సేవతోనే గుర్తింపు

గంభీరావుపేట: ప్రజాసేవతోనే ప్రజాప్రతినిధులకు గుర్తింపు లభిస్తుందని నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. పదవికాలం ముగిసిన ఎంపీపీ వంగ కరుణ, జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, ఎంపీటీసీలకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రవీందర్‌రావు హాజరయ్యారు.ప్రజాప్రతినిధులకు నాయకులు, అధికారులు, సర్పంచులు శాలువాలతో సత్కరించారు. ఐదేళ్లలో మండలాభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియాడారు. వైస్ ఎంపీపీ లత, సెస్ డైరెక్టర్ నారాయణరావు, ఎంపీడీవో రాజేందర్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఎంపీటీసీలకు సన్మానం

తంగళ్లపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పడిగెల మానస ఆధ్వర్యంలో ఎంపీటీసీలను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంజయ్య, సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్, ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణ, ఎంపీవో జోగం రాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు వెంకట్రావు, మాజీ ఎంపీపీలు సరస్వతి, గజభీంకార్ రాజన్న, మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య, మాజీ సర్పంచులఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వేణుగోపాలరావు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొండూరు రవీందర్‌రావు

సంక్షిప్త వార్తలు

- ప్రతాప రామకృష్ణకు పరామర్శ

వేములవాడ: బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ గుండె శస్త్ర చికిత్స అనంతరం వేములవాడకు చేరుకోగా ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు శంకర్ ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ..

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లికి చెందిన తుమ్మల నారాయణ, మండల కేంద్రానికి చెందిన మేగి లచ్చయ్య తల్లి అనారోగ్యంతో బాధిత కుటుంబాలను బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించారు. మృతికిగల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆగయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్నారు. మాజీ సర్పంచ్ బాల్‌రాజ్ నర్సాగౌడ్, నాయకులు ఉన్నారు.

- విజేతలకు బహుమతుల ప్రదానం

వీర్నపల్లి: మండలకేంద్రంలో వీర్నపల్లి కింగ్స్ లెవెన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. విజేతగా గర్జనపల్లి జట్టు రన్నరప్‌గా వీర్నపల్లి నిలిచింది. మొదటి విజేతకు రూ.5 వేలు, రన్నరప్కు రూ.2500తోపాటు జ్ఞాపికలను స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై రమేశ్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చంద్ పాషా, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, ఎంపీటీసీ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

- వేగంగా ఆధునికీకరణ పనులు

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్ పెట్రోల్‌బంక్ ఆధునికీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని పోతుగల్ సింగిల్‌విండో డైరెక్టర్ తన్నీరు బాపురావు తెలిపారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే పనులు చేస్తున్నామన్నారు. సహకార సంఘానికి చెందిన నాలుగు గ్రామాల రైతులకు అందుబాటులో పెట్రోల్, డీజిల్ ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. త్వరలోనే పనులు పూర్తిచేసి బంకును ప్రారంభిస్తామన్నారు.

- దాతల సాయంతో భవన నిర్మాణం

ఎల్లారెడ్డిపేట: మండల మున్నూరుకాపు సంఘం భవనంపై అంతస్తు నిర్మాణానికి పలువురు దాతలు రూ.14లక్షల విరాళాలు అందించారు. దాతల విరాళాలతో భవన నిర్మాణం పూర్తికాగా వారి పేరిట ఏర్పాటు చేసిన శిలాఫలకాలను మంగళవారం మున్నూరుకాపు సంఘం మండలాధ్యక్షుడు నంది కిషన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్‌రెడ్డి, జిల్లా కోశాధికారి తడుకల దేవరాజు, మండల ఉపాధ్యక్షుడు సకినాల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి మేగి నర్సయ్య, కోశాధికారి తులసీదాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

- మధ్యాహ్న భోజనం తనిఖీ

వీర్నపల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గ్రామ కార్యదర్శి పురుషోత్తం మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు.

నేడు మండల సమావేశం

ఎల్లారెడ్డిపేట: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరగనుంది. పాలకవర్గం పదవికాలం ఈనెల 4తో ముగియనుండడంతో ఇదే చివరి సమావేశం కానుంది. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

బియ్యం వితరణ

కోనరావుపేట: మండలంలోని సుద్దాలలో సింగారపు రత్నయ్య మృతిచెందగా బాధిత కుటుంబానికి అంబోజి వెంకటేశ్ తనవంతు సాయంగా 50 కిలోల బియ్యం మంగళవారం అందజేశారు. ఆయన వెంట మంగళగిరి శ్రీనివాస్, దొబ్బల కాంతయ్య, రాము, అమోస్, లింగయ్య, స్వామి, శంకర్ దావీదు, రాజయ్య, గంగయ్య ఉన్నారు.

ఘనంగా సన్మానం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వీపర్‌గా 40 ఏళ్లపాటు పని చేసిన దరిపెల్లి దేవయ్య మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. దేవయ్య దంపతులను గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు రూ.50వేల ఆర్థికసాయంగా అందించి పెద్ద మనసు చాటుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ..పీటీఎస్ అయినా ఉపాధ్యా య డిగా సేవలందించారని కొనియా డారు. ఎంపీటీసీ అపేరా సుల్తానా, మాజీ సర్పంచ్ నిమ్మ లక్ష్మి, హెచ్ఎం చంద్రశేఖర్, శ్రీనివాస్, దేవరాజు, ఉపాధ్యాయులు మిట్టపల్లి ప్రశాంత్, అరుణ, పద్మ, రమ్యశ్రీ, సునీత, పూర్వ విద్యార్థులు దేవేందర్, శ్రీనివాస్, లింగాల యాదగిరి, బాలనర్సయ్య, మాజిద్, గరిపెల్లి రమేశ్, సిరిపురం మహేందర్ పాల్గొన్నారు.



దంపతులను సన్మానించి ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఆటోలో 16 మంది ప్రయాణం

- కొత్త చట్టం ప్రకారం డ్రైవర్‌పై కేసు



ఎల్లారెడ్డిపేట: రెండురోజుల క్రితం సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తూ ఆటో బోల్తాపడి ఒకరు మరణించగా.. ఆరుగురు గాయాల పాలైన ఘటన మరువకముందే మరో డ్రైవర్ మంగళవారం ఆటోలో 16 మంది ప్రయాణికులను తరలిస్తుండగా పట్టుకొని కొత్త చట్టం ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రమాకాంత్ వివరాలు.. స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో పోలీసులు వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా, గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన ఆటో డ్రైవర్ గోనెల రాజు తన ఆటోలో 16 మందిని తీసుకెళ్తుండగా పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎవరైనా పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో తీసుకెళ్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.